GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 213 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 17-03-2024 | పేజీలు : 3

ఎలక్షన్ కోడ్...

రూ.50వేల కంటే ఎక్కువ తీసుకెళ్తే..?

టి మీడియా, మార్చి 16, హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈక్రమంలో ప్రజలు రూ.50వేల కంటే ఎక్కువ నగదును తీసుకొని వెళ్లరాదు అని సూచించింది. ఒకవేళ తీసుకొని వెళితే కచ్చితంగా రసీదు, ఇతర డాక్యుమెంట్స్ చూపించాల్సిందే అని వెల్లడించింది. తనిఖీల్లో దొరికితే పోలీసులు డబ్బును స్వాధీనం చేసుకుంటారని పేర్కొంది. బంగారం, వెండి వంటి ఆభరణాలు సైతం పెద్ద మొత్తంలో తీసుకెళ్లకూడదు. ఆస్పత్రి, ఇతర అత్యవసరాల కోసం డబ్బు తీసుకెళ్తే రోగి రిపోర్టులు, రసీదులను చూపించాలి అని తెలిపింది. కాగా, దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది ఎన్నికల కమిషన్.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది.కేంద్ర ఎన్నిల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ మరో ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు,జ్ఞానేశ్‌కుమార్ లతో కలిసి ఈ ఎన్నికల షెడ్యూల్‌ని విడుదల చేశారు.ఏప్రిల్ 19వ తేదీ నుంచి పోలింగ్ ప్రారంభమవుతుండగ,జూన్ 04న ఎన్నికల కౌంటింగ్ చేపట్టనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా... బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై కన్నెర్ర

టి మీడియా, మార్చి 16,హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై బీఆర్ఎస్ కన్నెర్ర చేసింది. అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. బస్సు డిపోల ముందు బీఆర్ఎస్ కార్యకర్తలు బైఠాయించారు. మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వెయ్యి మంది మోదీలు, రేవంత్‌లు వచ్చినా భయపడేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి మచ్చలేకుండా ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని నమ్మకం వ్యక్తంచేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు రోడ్లపై బైఠాయించారు. ప్రధాని మోడీదిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. నిజామాబాద్ పట్టణంలో జడ్పీ చైర్మన్ విఠాల్ రావు ధర్నాలో పాల్గొన్నారు. సిద్దిపేట పాత బస్టాంట్ చౌరస్తాలో బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నా చేశారు. మోడీ కేడీ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆదిలాబాద్‌లో వ్యాపార, వాణిజ్య సముదాయాలు సంపూర్ణంగా బంద్ పాటిస్తున్నాయి.కవిత అరెస్టుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మీర్‌పేటలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు.. మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బోరబండ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరసనలతో హోరెత్తించారు. ఇల్లందు పట్టణంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. అశ్వారావుపేట రింగురోడ్డు సెంటర్‌లో పార్టీ నాయకులు ధర్నా చేశారు.

బిఆర్ఎస్-కాంగ్రెస్ విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయింది

ప్రధాని మోడి

టి మీడియా, మార్చి 16, నాగర్ కర్నూల్ : బిఆర్ఎస్, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందని ప్రధాని మోడి ఎద్దేవా చేశారు. శనివారం నాగర్ కర్నూల్ లో నిర్వహించిన బిజెపి బహిరంగ సభలో ప్రధానమంత్రి మోడి ప్రసంగిస్తూ.. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసింది బిజెపినేనని అన్నారు. బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. కేంద్ర పథకాలతో అట్టడుగు వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఆదివాసి మహిళను రాష్ట్రపతిని చేశామని మోడి అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని అంబేద్కర్‌ను కెసిఆర్ అవమానించారని ఆరోపించారు. కాంగ్రెస్ 2 జి స్కాం చేస్తే .. బిఆర్ఎస్ ప్రాజెక్టుల పేరుతో దోచుకుందన్నారు. అవినీతిపరులు ఎవరూ తప్పించుకోలేరు అని అన్నారు. మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోడి తెలిపారు. బిఆర్ఎస్ పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా బిఆర్ఎస్, కాంగ్రెస్ తెలంగాణ ప్రజల కలలను చిదిమేశాయని%ూ% ఇన్నేళ్లు బిఆర్ఎస్ అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. తెలంగాణను నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలు అని మోడి విమర్శించారు.

ఈడీ కస్టడీకి ఎమ్మెల్సీ కవిత..

టి మీడియా, మార్చి 16, హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసింది ఈడీ. శుక్రవారం రాత్రే ఢిల్లీకి తీసుకెళ్లింది. శనివారం రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చింది. ఈడీ, కవిత తరపు న్యాయవాదులు వాడీవేడీగా వాదనలు వినిపించారు. అయితే కోర్టు కవితకు 7రోజుల పాటు కస్టడీ విధించింది. ఈనెల 23వతేదీ వరకు కవిత ఈడీ కస్టడీలో ఉండనున్నారు. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరుచాలని ఈడీని ఆదేశించింది. రిమాండ్ రిపోర్ట్ లోని అంశాలు... ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసులో కవిత కీలక సూత్రధారుల్లో ఒకరు. మాగుంట రాఘవ, శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి సౌత్ సిండికేట్ ఏర్పాటుచేసి కుట్ర చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలతో కుమ్మక్కై రూ.100 కోట్ల మేర ముడుపులను సమర్పించారు. ఆ మేరకు ప్రతిఫలం పొందేలా ఢిల్లీ మద్యం పాలసీలో తమకు అనుకూలంగా నిబంధనలు రూపొందించారని రిమాండ్ రిపోర్టులో ఉంది.

ఎన్నికల నోటిఫికేషన్‌తో జగన్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్

టీడీపీ అధినేత చంద్రబాబు

టి మీడియా, మార్చి 16, అమరావతి : ఎన్నికల నోటిఫికేషన్‌తో ఏపీలో ఉన్మాది పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభమయ్యిందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్‌రావడంతో ఏపీ ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చినట్టుగా ఉందని వ్యాఖ్యనించారు. రానున్న ఎన్నికల్లో సైకోను ఇంటికి పంపుతున్నామని వెల్లడించారు.కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వమే వస్తుందని సర్వేలన్నీ ప్రకటిస్తున్నాయని , ఇది నిజమని ధీమాను వ్యక్తం చేశారు. ఎవరూ ఊహించని విధంగా ఎన్డీయేకు ఎన్నికల ఫలితాలు రానున్నాయని పేర్కొన్నారు.నోటిఫికేషన్ విడుదలైనందున ఇక ప్రభుత్వానికి భయపడేది లేదని స్పష్టం చేశారు. స్వాతంత్ర పోరాటం తరహాలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి ఏపీని విముక్తి చేసేలా పోరాడాలని పిలుపునిచ్చారు. వచ్చే 45 రోజులు ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని స్లోగన్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఏపీలో మాత్రం రాతియుగం వైపు తీసుకెళ్తు న్నారని ఆరోపించారు.

లోక్‌సభ,4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

దేశవ్యాప్తంగా మోగిన ఎన్నికల నగారా

7 దశల్లో లోక్‌సభ ఎన్నికలు

టి మీడియా, మార్చి 16,న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం (ఇసి) శనివారం విడుదల చేసింది. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా విడుదల చేయనున్నట్లు ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రకటించారు. కాశ్మీర్‌లో కూడా ఎన్నికలు నిర్వహించాల్సి వుందని అన్నారు. దేశవ్యాప్తంగా నేటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.ప్రస్తుత 17వ లోక్‌సభ గడువు జూన్ 16తో ముగియనున్న సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా సుమారు 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఇసి తెలిపారు. వారిలో 49.7 కోట్ల మంది పురుష ఓటర్లు, 47.1 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. కోటి 80 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారు. వందేళ్లు దాటిన వారు 2 లక్షల 18 వేల మంది ఉన్నారు. 85 ఏళ్లు నిండిన వారు 82 లక్షల మంది. 85 ఏళ్లు దాటిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు ఓట్ ఫర్ హెూం పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. 48వేల ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. 18-19 వయస్సు మధ్య ఉన్న ఓటర్లు 21 లక్షల మంది. 12 రాష్ట్రాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 1.5 కోట్ల మంది ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గననున్నారు. దేశవ్యాప్తంగా 55 లక్షల ఇవిఎంలు సిద్ధం చేసినట్లు ప్రకటించారు. మొదటి సారిగా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు డ్రోన్స్ వినియోగించనున్నట్లు ప్రకటించారు.

బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా..

ప్రతి జిల్లాలో ఒక కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్న సీఈసీఈసీకి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు ఉంటాయన్న రాజీవ్ కుమార్సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ పై వెంటనే స్పందించేలా పటిష్టమైన యంత్రాంగం ఏర్పాటుబ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నరు. ఎన్నికల విధులకు దూరంగా వాలంటీర్లు.. ఎన్నికల విధులకు దూరంగా వాలంటీర్లు,ఎన్నికల విధులకు తాత్కాలిక సిబ్బందిని అనుమతించని ఎన్నికల సంఘంఈడీ సహకారంతో అన్ని రాష్ట్రాల్లో నిఘా పెంచామన్నరు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది.

7 దశల్లో లోక్‌సభ ఎన్నికలు

17వ లోక్‌సభ పదవీకాలం 16 జూన్ 2014తో ముగియనుంది. అంతకు ముందు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉండగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఏ పార్టీ లేదా కూటమికి మెజారిటీ 272 సీట్లు అవసరం. 2019 లోక్‌సభ ఎన్నికల గురించి మాట్లాడుతూ, ఏప్రిల్ 11 నుంచి మే 19 మధ్య 7 దశల్లో ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 23 న ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. అలాగే 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. బీహార్, గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్, హిమాచల్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 26 అసెంబ్లీలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి.

బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా

టి మీడియా, మార్చి 16,హైదరాబాద్ : బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ అధికారికంగా ట్వీట్ చేశారు. బరువెక్కిన హృదయంతో బిఎస్పీని వీడాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను ఈ సందేశాన్ని టైప్ చేయలేకపో తున్నా ను. కానీ కొత్త మార్గంలో వెళ్లే సమయం వచ్చినందున తాను తప్పక టైప్ చేయాల్సి వచ్చింది. దయచేసి క్షమించండి.. తనకు మరో మార్గం లేదంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఒకే రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు



టి మీడియా, మార్చి 16,హైదరాబాద్: దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. లోక్‌సభ ఎన్నికలతోపాటు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. 7 విడతల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి మొదలు కానున్నాయి. ఏప్రిల్ 19న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమువుతాయి. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఒకే రోజున మే 13న లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు, 25 లోక్‌సభ స్థానాలకు ఒకే రోజు పోలింగ్ నిర్వహిస్తారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఇటు తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మే13వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. తెలంగాణలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. కాగా, దేశవ్యాప్తంగా ఏడు విడుతల్లో పోలింగ్ పూర్తి అయ్యాక, జూన్ 4న కౌంటింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మరోవైపు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభతోపాటు తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన వెలువడుతుంది. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు అనుమతిస్తారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. మే 13వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఇక దేశవ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ ముగిసిన తర్వాత, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. అదే రోజు తుది ఫలితాలను వెల్లడిస్తారు. జూన్ ఆరు నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది.

దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. లోక్‌సభ ఎన్నికలతోపాటు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. 7 విడతల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి మొదలు కానున్నాయి. ఏప్రిల్ 19న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమువుతాయి. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఒకే రోజున మే 13న లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు, 25 లోక్‌సభ స్థానాలకు ఒకే రోజు పోలింగ్ నిర్వహిస్తారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఇటు తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మే13వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. తెలంగాణలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. కాగా, దేశవ్యాప్తంగా ఏడు విడుతల్లో పోలింగ్ పూర్తి అయ్యాక, జూన్ 4న కౌంటింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మరోవైపు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభతోపాటు తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన వెలువడుతుంది. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు అనుమతిస్తారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. మే 13వ తేదీన ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఇక దేశవ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ ముగిసిన తర్వాత, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. అదే రోజు తుది ఫలితాలను వెల్లడిస్తారు. జూన్ ఆరు నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది.

175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాల్లో వైసీపీ అభ్యర్థుల ప్రకటన

- తండ్రి సమాధి వద్ద వైఎస్ జగన్ ముందుగా నివాళులు
- 18న ఇచ్ఛాపురం నుంచి ఎన్నికల ప్రచారం

టి మీడియా, మార్చి 16, కడప :

ఏపీలో ఎన్నికల పోరు తారా స్థాయికి చేరింది. సీఎం వైఎస్ జగన్ వైఎస్ఆర్సీపీకి సంబంధించిన 175 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ముందుగా కడప విమానాశ్రయానికి చేరుకున్న సీఎం జగన్, అక్కడి నుంచి తన తండ్రి వైఎస్ఆర్ ఘాట్ వద్దకు వెళ్లారు. తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగుతున్న వారి జాబితాను ప్రకటించారు. ఈసారి విజయం వరించడం కోసం ఎన్నికల జైత్రయాత్రను ప్రారంభించే ముందు తండ్రి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. మార్చి 16న అభ్యర్థుల 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ఒకేసారి ప్రకటించారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాద్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా.. ఎంపీ నందిగామ సురేష్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. మార్చి 18న ఇచ్ఛాపురం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను గతం కంటే కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు సీఎం జగన్. మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో ఓసీలకు 84, బీసీలకు 48, ఎస్సీ 10, ఎస్టీలకు 33 సీట్లను కేటాయించారు. మొత్తం 25 పార్లమెంట్ సీట్లలో బీసీలకు 11, ఎస్సీ 4, ఎస్టీ 1, ఓసీలకు 9 సీట్లు కేటాయించారు.

ఈ కార్యక్రమంలో సీఎం జగన్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి, కడప స్థానిక నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన మ్యానిఫెస్టోపై తీవ్ర కసరత్తు జరుగుతోంది. మ్యానిఫెస్టోలో పొందుపర్చాల్సిన మరిన్ని అంశాలపై చర్చిస్తున్నారు. మరో రెండు రోజుల్లో మ్యానిఫెస్టోను కూడా విడుదల చేసే అవకాశం ఉంది.

పార్లమెంట్అభ్యర్థుల తుది జాబితా..

శ్రీకాకుళం – పేరాడ తిలక్ – బిసి కళింగ
విజయనగరం – బెల్లాన చంద్రశేఖర్ – బిసి తూర్పు కాపు
విశాఖపట్నం – బొత్స ఝాన్సీ లక్ష్మీ – బిసి తూర్పు కాపు
అరకు – చెట్టి తనూజ రాణి – ఎస్టీ వాల్మీకి
కాకినాడ – చెలమలశెట్టి సునీల్ – ఓసీ కాపు
అమలాపురం – రాపాక వరప్రసాద్ – ఎస్సి మాల
రాజమండ్రి – డా. గూడురి శ్రీనివాసులు – బిసి శెట్టి బలిజ
నర్సాపురం – గూడూరి ఉమా బాల – బిసి శెట్టి బలిజ
ఏలూరు – కారుమూరి సునీల్ కుమార్ – బిసి యాదవ
మచిలీపట్నం – డా. సింహాద్రి చంద్రశేఖర్రావు – ఓసీ కాపు
విజయవాడ – కేశినేని శ్రీనివాస (నాని) – ఓసీ కమ్మ
గుంటూరు – కిలారి వెంకట రోశయ్య – ఓసీ కాపు
నర్సరావుపేట – డా. పి. అనిల్ కుమార్ యాదవ్ – బిసి యాదవ
బాపట్ల – నందిగాం సురేష్ బాబు – ఎస్సి మాదిగ
ఒంగోలు – చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి – ఓసీ రెడ్డి
నెల్లూరు – వేణుంబాక విజయసాయిరెడ్డి – ఓసీ రెడ్డి
తిరుపతి – మద్దిల గురుమూర్తి – ఎస్సీ మాల
చిత్తూరు – ఎస్ రెడ్డప్ప ఎస్సీ – మాల
రాజంపేట – పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి – ఓసీ రెడ్డి
కడప – వైఎస్ అవినాష్రెడ్డి – ఓసీ రెడ్డి
కర్నూలు – బివై రామయ్య – బిసి బోయ
నంద్యాల – పోచ బ్రహ్మానందరెడ్డి – ఓసీ రెడ్డి
హిందూపుర్ – జోలదరసి శాంత – బిసి బోయ
అనంతపురం – మాలగుండ్ల శంకర నారాయణ – బిసి కురుబ

అసెంబ్లీ అభ్యర్థుల తుది జాబితా..

శ్రీకాకుళం – ధర్మాన ప్రసాదరావు
ఆమదాల వలస – తమ్మినేని సీతారాం
నరసన్న పేట – ధర్మాన క్రిష్ణదాస్
పాతపట్నం –రెడ్డి శాంతి
టెక్కలి – దువ్వాడ శ్రీనివాస్
ఇచ్ఛాపురం – పిరియా విజయ
పలాస – సీదిరి అప్పలరాజు
రాజాం – డాక్టర్ తలే రాజేశ్
విజయనగరం – కోలగట్ల వీరభద్రస్వామి
బొబ్బిలి– వెంకట చినప్పలనాయుడు
గజపతి నగరం– బొత్స అప్పల నర్సయ్య
చీపురుపల్లి– బొత్స సత్యనారాయణ
పార్వతీపురం – అలజంగి జోగారావు
కురుపాం – పాముల పుష్ప శ్రీవాణి
సాలూరు – పీడిక రాజన్నదొర
పాలకొండ – కళావతి
నెల్లిమర్ల– అప్పలనాయుడు
ఎచ్చెర్ల– కిరణ్కుమార్
గాజువాక – గుడివాడ అమర్నాథ్
విశాఖ దక్షిణ – వాసుపల్లి గణేశ్
విశాఖ ఉత్తర – కేకే రాజు
భీమిలి – ముత్తంశెట్టి శ్రీనివాసరావు
విశాఖ తూర్పు – ఎంవీవీ సత్యనారాయణ
విశాఖ పశ్చిమ – అడారి ఆనంద్
శృంగవరపుకోట – కడుబండి శ్రీనివాసరావు
పెందుర్తి – అన్నంరెడ్డి అదీప్రాజ్
పాయకరావుపేట %––% కంబాల జోగులు
చోడవరం – కరణం ధర్మశ్రీ
నర్సీపట్నం – పెట్ల ఉమాశంకర్ గణేశ్
అనకాపల్లి – మలసాల భరత్కుమార్
మాడుగుల – బూడి ముత్యాల నాయుడు
ఎలమంచిలి – ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు
అరకు – మత్స్యలింగం
పాడేరు – మత్స్యరాజు విశ్వేశ్వరరాజు
రంపచోడవరం – నాగులపల్లి ధనలక్ష్మి
నిడదవోలు – గడ్డం శ్రీనివాస నాయుడు
రాజమండ్రి సిటీ – మార్గాని భరత్
రాజమండ్రి రూరల్ – చెల్లుబోయిన వేణుగోపాల్ క్రిష్ణ
కొవ్వూరు – తలారి వెంకటరావు
నరసాపురం– నాగరాజు వరప్రసాద రాజు
జగ్గంపేట– తోట నరసింహం
తుని– దాడిశెట్టి రాజా
పిఠాపురం– వంగా గీత
కాకినాడ సిటీ – ద్వారంపూడి చంద్రశేఖ్ రెడ్డి
కాకినాడ రూరల్ – కురసాల కన్నబాబు
రాజోలు – గొల్లపల్లి సూర్యారావు
ముమ్మిడివరం– పొన్నాడ వెంకట సతీశ్ కుమార్
రామచంద్రపురం– పిల్లి సూర్య ప్రకాశ్
అమలాపురం– పినిపే విశ్వరూప్
పి.గన్నవరం– విప్పర్తి వేణుగోపాల్
మండపేట– తోట త్రిమూర్తులు
అనపర్తి– సత్యసూర్య నారాయణ రెడ్డి
గోపాలపురం– తానేటి వనిత
రాజానగరం – జక్కంపూడి రాజా
భీమవరం % – గ్రంధి శ్రీనివాస్
ఆచంట – శ్రీరంగ రాజు
తణుకు – కారుమూరి వెంకట నాగేశ్వరరావు
ఉండి – పీవీఎల్ నరసింహరాజు
తాడేపల్లి గూడెం– కొట్టు సత్యనారాయణ
పాలకొల్లు – గూడాల శ్రీహరి గోపాలరావు
చింతలపూడి– కంభం విజయరాజు
ఏలూరు: ఆళ్ల నాని
ఉంగుటూరు: పుప్పాల శ్రీనివాసరావు
పామర్రు: కైలే అనిల్ కుమార్
అవనిగడ్డ: సింహాద్రి రమేశ్ బాబు
మచిలీపట్నం: పేర్ని కిట్టు
పెడన: ఉప్పల రమేశ్
గుడివాడ: కొడాలి నాని
గన్నవరం: వల్లభనేని వంశీ
పెనమలూరు: జోగి రమేశ్
నందిగామ: మొండితోక జగన్మోహనరావు
తిరువూరు: స్వామిదాస్
విజయవాడ ఈస్ట్: దేవినేని అవినాశ్
విజయవాడ వెస్ట్: షేక్ అసిఫ్
విజయవాడ సెంట్రల్: శ్రీనివాస్
జగ్గయ్యపేట: ఉదయభాను
మైలవరం: శరణాల తిరుపతి రావు
ప్రత్తిపాడు %––% ఒరుపుల సుబ్బారావు
తాడికొండ: మేకతోటి సుచరిత
ప్రత్తిపాడు: బాలసాని కిరణ్కుమార్
తెనాలి: అన్నాబత్తుని శివకుమార్
పొన్నూరు: అంబటి మురళి
గుంటూరు వెస్ట్: విడదల రజని
మంగళగిరి: మురుగుడు లావణ్య
గుంటూరు ఈస్ట్: షేక్ నూర్ ఫతిమా
పెద్దకూరపాడు: నంబూరు శంకర్రావు
వినుకొండ: బొల్లా బ్రహ్మయ్యనాయుడు
సత్తెనపల్లి: అంబటి రాంబాబు
గురజాల: కాసు మహేశ్ రెడ్డి
చిలకలూరిపేట: కావేటి శివమనోహర్ నాయుడు
నర్సరావుపేట: గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
మాచర్ల: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
రేపల్లె: రేవూరి గణేశ్
బాపట్ల: కోన రఘుపతి
వేమూరు: వరికూటి అశోక్ బాబు
సంతనూతలపాడు: మేరుగ నాగార్జున
అద్దంకి: పాణెం హనిమి రెడ్డి
పర్చూరు: ఎడం బాలాజీ
చీరాల: కరణం వెంకటేశ్
దర్శి: బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి
యర్రగొండపాలెం: తాటిపర్తి చంద్రశేఖర్
గిద్దలూరు: కుందూరు నాగార్జున రెడ్డి
ఒంగోలు: బాలినేని శ్రీనివాసరెడ్డి
కనిగిరి: దద్దాల నారాయణ యాదవ్
మార్కాపురం: అన్నా రాంబాబు
కందుకూరు %––% బుర్రా మధుసూదన్ యాదవ్
కావలి: రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి
కోవూరు: నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి
నెల్లూరు సిటీ: మహమ్మద్ ఖలీల్ అహ్మద్
నెల్లూరు రూరల్: ఆడాల ప్రభాకర్ రెడ్డి
ఉదయగిరి: మేకపాటి రాజగోపాల్ రెడ్డి
ఆత్మకూరు: మేకపాటి విక్రమ్ రెడ్డి
సర్వేపల్లి: కాకాని గోవర్ధన్ రెడ్డి
గూడూరు: మేరిగ మురళీధర్
రాయదుర్గం – మెట్టు గోవిందరెడ్డి
ఉరవకొండ –వై. విశ్వేశ్వరరెడ్డి
గుంతకల్లు – వై. వెంకటరామిరెడ్డి
తాడిపత్రి – కేతిరెడ్డి పెద్దారెడ్డి
శింగనమల –మన్నెపాకుల వీరాంజినేయులు
అనంతపురం అర్బన్ – అనంత వెంకటరామిరెడ్డి
కల్యాణదుర్గం – తలారి రంగయ్య
రాప్తాడు – తోపుదుర్తి ప్రకాశ్రెడ్డి
తంబళ్లపల్లె – పెద్దిరెడ్డి ద్వారకానాథ్రెడ్డి
పీలేరు%– చింతల రామచంద్రారెడ్డి
మదనపల్లె – నిసార్ అహ్మద్
రాజంపేట – ఆకేపాటి అమర్నాథ్రెడ్డి
కోడూరు – కె.శ్రీనివాసులు
రాయచోటి – గడికోట శ్రీకాంత్రెడ్డి
నగరి – ఆర్కే రోజా
గంగాధర నెల్లూరు – కృపాలక్ష్మి
చిత్తూరు –ఎం. విజయానందరెడ్డి
పూతలపట్టు – డాక్టర్ సునీల్కుమార్
పలమనేరు – ఎన్.వెంకటేశ గౌడ
కుప్పం – కేజే భరత్
పుంగనూరు – పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
కర్నూలు –ఎండీ ఇంతియాజ్
పత్తికొండ – కంగాటి శ్రీదేవి
కోడుమూరు – ఆదిమూలపు సతీశ్
ఎమ్మిగనూరు – బుట్టారేణుక
మంత్రాలయం – వై. బాలనాగిరెడ్డి
ఆదోని – వై.సాయి ప్రసాద్రెడ్డి
ఆలూరు – బి. విరూపాక్షి
ఆళ్లగడ్డ – గంగుల బిజేంద్రారెడ్డి
శ్రీశైలం – శిల్పా చక్రపాణిరెడ్డి
నందికొట్కూరు – డాక్టర్ దారా సుధీర్
పాణ్యం – కాటసాని రాంభూపాల్రెడ్డి
నంద్యాల – శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డి
బనగానపల్లి – కాటసాని రామిరెడ్డి
డోన్– బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి
మడకశిర– ఈర లక్కప్ప
హిందూపురం – టీఎన్. దీపిక
పెనుకొండ – కేవీ ఉష శ్రీ చరణ్
పుట్టపర్తి– దుద్దుకుంట శ్రీధర్రెడ్డి
ధర్మవరం – కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి
కదిరి – బీఎస్ మక్బూల్ అహ్మద్

కొల్లాపూర్ అభివృద్ధే నా లక్ష్యం

- మంత్రి జూపల్లి

టీ మీడియా, మార్చి 16, కొల్లాపూర్:

కొల్లాపూర్ పట్టణం లోని పలు వార్డుల లో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యటించారు. వార్డుల లో ఉన్న సమస్యల ను తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించాలని కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ను మంత్రి జూపల్లి ఆదేశించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం ఆవరణం చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.అదే విధంగా వేసవి ని దృష్టి లో పెట్టు కొని మున్సిపాలిటీ పరిధి లో తాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే పలు వార్డుల లో పైపు లైన్ లు వేసిన కారణం గా అక్కడక్కడ ధ్వంసమైన సిసి రోడ్ల నిర్మాణాని కి వెంటనే ప్రతి పాదనలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద కేటాయించిన నిధుల తో పలు వార్డుల లో గుర్తించిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని,అలాగే మున్సిపాలిటీ పరిధి లో నిర్మాణం మధ్య లో ఆగిపోయిన కళ్యాణ మండపాన్ని వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్ లు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,సంబంధిత అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న డా. జిల్లెల చిన్నారెడ్డి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో :

గద్వాల పట్టణ కేంద్రంలోని ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పెళ్లి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి..

- ఆ వెంటనే కేబినెట్ హోదా..!

టి మీడియా, మార్చి 16,హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహాలు రచిస్తుండగా.. పలు కీలక పార్టీలు మారుతున్నాయి. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. బీజేపీ నేత, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బీజేపీ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ ఆశించి నిరాశచెందిన ఆయన తన కుమారుడు మిథున్‌రెడ్డితో కలిసి నిన్న (శుక్రవారం) కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు ఆయన తన రాజీనామా లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాకు పంపారు. లేఖలో ఆయన పార్టీ మారడానికి గల కారణాలను లేఖలో వివరించారు. తాజాగా.. బీజేపీ తన పార్లమెంటు అభ్యర్థులను ప్రకటించినప్పుడు, మహబూబ్ నగర్ స్థానానికి అభ్యర్థిగా డికె అరుణను ఎంపిక చేశారు. ఈ స్థానం నుంచి జితేందర్ రెడ్డి పోటీ చేయాలని భావించగా, డీకే అరుణపై హైకమాండ్ మొగ్గు చూపింది. దీంతో జితేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఈనేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి పార్టీ మార్పుపై చర్చించారు. దీంతో.. కాంగ్రెస్‌లో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు జితేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పార్టీలో చేరిన వెంటనే.. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా, రాష్ట్ర ప్రభుత్వానికి క్రీ

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసనగా ధర్నా

- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో :

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసనగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రాజీవ్ చౌరస్తా నందు పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి ఆధ్వర్యములో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు.యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మాణిక్యం, బీచూపల్లీ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలో బి.అర్.యస్ పార్టీనీ కె.సి.అర్ ని బలహీన పరచాలని కుట్రలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్ని కవిత ని అరెస్ట్ చేయడం జరిగింది అని అన్నారు.సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉన్న బేఖాతర్ చేస్తూ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఒక మహిళ అని చూడకుండా కోర్టుకు వెళ్ళే అవకాశం ఇవ్వకుండా అరెస్ట్ చేయడం తగదని వెంటనే కవిత ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్స పుట్టపాక.మహేశ్, నాగన్న యాదవ్, బండారు కృష్ణ, కంచె.రవి నాయకులు తిరుమల్, శరవంద, స్టార్.రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,అరుణ్ యాదవ్, దేవార్ల.నరసింహ,సయ్యద్. జమీళ్, ఎం .బాలు నాయుడు, జోహేబ్, చిట్యాల రాము, మహేశ్వర రెడ్డి,కో.ఆప్షన్ ఇమ్రాన, ముద్దుసార్, కవిత, సాయిలీల, ప్రవీణ్,లోకాజీ, సిరీవాటి సురేష్, శంకర్, రామస్వామి,తోట.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీకి వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో :

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహించిన విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వనాయకుడు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్ బంగారు శృతి తో కలిసి వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను బహూకరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ తో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సభకు చాలా పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారని పోలింగ్ తేదీ వరకు ఇలాగే గట్టిగా కష్టపడి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడిగా పోతుగంటి భరత్ ప్రసాద్ ను పార్లమెంటుకు పంపించాలని నాగర్ కర్నూల్ భవిష్యత్తును నేను చూసుకుంటానని పేర్కొనడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన పాల్గొనడం జరిగింది.

ఈడి దాడులు బిజెపి కక్షపూరిత చర్యలే

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

టీ మీడియా, మార్చి 16, గోదావరిఖని:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఈడి దాడులు చేయిస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆరోపించారు. కవిత అరెస్టును నిరసిస్తూ టిఆర్ఎస్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం గోదావరిఖని గాంధీ చౌరస్తాలో నల్లజెండాలతో నిరసన చేశారు. ఈ సందర్భంగా . వారు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కల్వకుంట్ల కవితను అరెస్టు చేయా డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని ఈశ్వర్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అరెస్టు చేసిన కవితను బేశరత్తుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెంట రాజేష్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవితా సరోజిని, కన్నూరి సతీష్ కుమార్, నాయకులు, మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, శ్రీనివాస్, నూతి తిరుపతి,జాహిద్ పాషా, మొగిలి, రమేష్, దేవరాజ్,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అచ్చ వేణు, సదానందం, రామ్మూర్తి, తోకల రమేష్, జద్దన్, శంకర్, జక్కుల తిరుపతి, నజాముద్దీన్,మహంకాళి అంజయ్య, అల్లం ఐలయ్య, బాలరాజు, ప్రభంజన్ రెడ్డి, శరత్, చింటూ ప్రశాంత్ పవన్ సారయ్య వేణు, సంధ్యారెడ్డి, పద్మ, కోడి రామకృష్ణ, రాయలింగు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన ఖని నాగండ్ల రవికుమార్

టీ మీడియా, మార్చి 16, గోదావరిఖని :

గోదావరిఖని సప్తగిరి కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ కు అరుదైన అవకాశం డాక్టరేట్ పొందానని ఆయన తెలిపారు. ఆయన చదువుకున్న స్థాయి నుంచి చదువు చెప్పే స్థాయికి వెళ్లి ఎంతోమంది విద్యార్థులకు విద్యా బోధనలు అందించడంతో పాటు పలు రంగాల్లో రాణించినందుకుగాను ఆయన డాక్టరేట్ పట్టా పొందారు. సామాజిక సేవలో నేనున్నానంటూ ముందుకు వస్తూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదరించి తోచినంత సహాయం చేసేవారు. నిరుపేదల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ప్రవేశాలు, నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో ఆయన దిట్ట... సామాజిక సేవ ఆపన్న హస్తం, విద్యాబుద్ధులు దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు మమత,అబ్రహంలు ఆయనకు డాక్టరేట్ పట్టాను అందజేశారు. మరింత సామాజిక సేవలో పాల్గొని ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ డాక్టరేట్ పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి, అధ్యాపక బృందం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

- అలయన్స్ సేవలను అభినంధించిన ఎంఈఓ ఛాయాదేవి

టీ మీడియా, మార్చి 16, ధర్మారం :

ధర్మారం అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నెషనల్ కమిటి చైర్మెన్ సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న 50 మంది విద్యార్థులకు రూ.5000 విలువగల పరీక్ష సామాగ్రినీ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలపైన ఏకగ్రత్త పెట్టి మంచి ర్యాంకును సాధించాలని, మంచి ఫలితాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచిస్తూ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి ఛాయాదేవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్లబ్ సభ్యులను ప్రశంసించి, విద్యార్థులు పరీక్షలో మంచి ర్యాంకు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా 258 జోన్ చైర్మన్ తాళ్లపెల్లి సురేందర్ గౌడ్, అధ్యక్షులు కొత్త మోహన్, ఉపాధ్యక్షులు తోడేటి మురళి గౌడ్,ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి ఎలిగేటి మహేందర్, పిఆర్ఓ బైరిచంద్రమౌళి, నడిమెట్ల సత్యనారాయణ, పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

టీ మీడియా, మార్చి 16, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ లో సుమారు 70 నుండి 75 సంవత్సరాల మధ్య వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మరణించి ఉండడం శనివారం అక్కడి ప్రజలు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అతని వద్ద అడ్రస్, ఆధారాలు ఏమీ లేవు బ్లూ రంగు టీ షర్టు మాత్రమే కలదు, ప్యాంటు లేదు, వీపుపై ఒక పుట్టుమచ్చ ఉంది, తెల్లటి గడ్డం మీసాలు తల వెంట్రుకలు ఉన్నాయి. అతని వేషధారణ ప్రకారం భిక్షాటన చేసుకుని జీవిస్తున్నట్లు తెలుస్తోంది. అతని శవము మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరచడం జరిగినది.కాజీపేట ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఉత్తరువు ప్రకారం కె.సంపత్ దర్యాప్తు జరుపుతున్నారు.ఇతని ఆచూకీ తెలుసుకొనుటకు 8712658578,832851217 ఈ నెంబర్లను సంప్రదించగలరు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ రాస్తారోకో

- ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు

టీ మీడియా, మార్చి 16, రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీ, గద్దెరాగడి వద్ద శనివారం సీనియర్ నాయకులు పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, రాజా రమేష్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. కవిత అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఆడబిడ్డ అని చూడకుండా ముందస్తు సమాచారం లేకుండా ఒక తీవ్రవాదిని,దేశద్రోహిని అరెస్టు చేసినట్లు ఒక ప్రజా ప్రతినిధిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో ఇది ఒక చీకటి రోజు అని ఇది ప్రజాస్వామ్యం, నియంత పాలన కాదు గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేపడతాం ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాం అని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదేలు, జిలకర మహేష్,పరపల్లి తిరుపతి,గడ్డం సంపత్, జాడి శ్రీనివాస్ ,అనిల్ రావు,సీనియర్ నాయకులు రామిడి కుమార్, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

వెలిమల శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

టీ మీడియా, మార్చి 16, పటాన్చెరు : పటాన్చెరు నియోజకవర్గం లోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పట్లోళ్ల రవీందర్ రెడ్డి, ఒగ్గు కొమరయ్య, అమరేందర్ రెడ్డి, అమృత రెడ్డి,బాలకృష్ణ, కృష్ణ, రాజు,గోపాల్, సత్తి, శ్రీనివాస్, వెంకటేశ్,మహిపాల్,ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి ఆర్థిక సహాయం

- యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో : వనపర్తి మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామానికి చెందిన వారాల బుచ్చన్న వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. అతడు గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి నవభారత్ గ్రామ యువకులు కృష్ణకుమార్, భరత్, శివ, నితిన్, సూర్య, రాజేష్,రవి, సురేష్, వంశి,బుచ్చిరెడ్డి వనపర్తి యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా శనివారం బుచ్చన్న మృతదేహానికి నివాళులర్పించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసానిచ్చారు.

గ్రామపంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో : వనపర్తి వనపర్తి మండల పరిధిలోని కాశీంనగర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు బండారి చిన్న రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకుడు రేవల్లి రాములు ఈ సమాచారాన్ని వనపర్తి యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా గ్రామానికి వెళ్లి చిన్న రాములు మృతదేహానికి నివాళులర్పించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. రాములు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు సదుర్ల వినోద్ కుమార్, రేవల్లి రాములు, సాయి కిరణ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో : వనపర్తి నియోజకవర్గం గోపాల్పేట మండల కేంద్రానికి చెందిన శివశంకర్ కరెంట్ షాక్ కు గురై ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. ఇందుకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి మంజూరికి దరఖాస్తు చేసుకోగా రూ 60 వేలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్యే వనపర్తి లోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. గత ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరికి సంవత్సరాల తరబడి ఎదురుచూసే వాళ్ళమని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే తమకు చెక్కులను మంజూరు చేసిందని లబ్ధిదారుడు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సత్యశీలరెడ్డి, శివన్న, చంద్రశేఖర్,మల్లేష్, నాగ శేషు, వెంకటయ్య, వెంకట్రాములు, భాస్కర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేతలను పరిశీలించిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

టీ మీడియా, మార్చి 16, పటాన్చెరు : పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో కూల్చివేతలను పరిశీలించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం అత్యంత సహజమని, ప్రతిపక్షాలను అణిచివేయాలన్న కుట్రతో అధికార వ్యవస్థను ఉపయోగించుకొని ఆస్తులను నష్టపరిచే విధంగా చర్యలకు ఉపక్రమించడం సరికాదని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, చేసిన విజ్ఞన్న

టీ మీడియా, మార్చి 16, ఓదెల : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో గల, రైతు వేదికలో, మండలానికి చెందిన, పలు గ్రామాల, లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, చెక్కులు 37 మందికి అందించడం జరిగింది,?37,04,292/- లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన పెద్దపెల్లి శాసనసభ్యులు, చింతకుంట విజయ రమణారావు, ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీలు, సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీజేపీ అంటే బాబు, జగన్, పవన్..

-తెలంగాణ సీఎం రేవంత్ వ్యాఖ్యలు..

టీ మీడియా, మార్చి 16, విశాఖ : బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఆరోపించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. స్టీల్ ప్లాంట్ ప్రైటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలో కాంగ్రెస్ నిర్వహించిన న్యాయ సదస్సు బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్.. ఏపీలో ప్రశ్నించే గొంతులు లేవన్నారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఆరోపించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. స్టీల్ ప్లాంట్ ప్రైటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలో కాంగ్రెస్ నిర్వహించిన న్యాయ సదస్సు బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్.. ఏపీలో ప్రశ్నించే గొంతులు లేవన్నారు. వైసీపీ, టీడీపీ రెండూ ఢిల్లీలో మోదీకి మద్దతిచ్చే పార్టీలే అని విమర్శించారు. ఒకప్పుడు రాష్ట్రంలోని నేతలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడితే.. ఇప్పుడు మాత్రం ఇక్కడి నేతలు ఢిల్లీలో రాష్ట్ర ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని విమర్శించారు. ఏపీలో ప్రధాని మోదీని ప్రశ్నించే వారే లేరన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చేవారే ఆయన నిజమైన వారసులు అన్నారు రేవంత్ రెడ్డి. షర్మిల వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం పని చేస్తున్నారని అన్నారు. ఎప్పటికైనా షర్మిల సీఎం అవుతారని చెప్పారు.

విద్యార్థుల స్కాలర్ షిప్ ల విడుదలకు కృషి చేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ ని ప్రొఫెసర్ కోదండరాం ని కలిసి కోరిన శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో : పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ కళాశాల సంఘం అధ్వర్యంలో శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్, రాష్ట్ర ప్రైవేట్ కళాశాల సంఘం ఉపాధ్యక్షులు సురగౌని శ్రీనివాస్ గౌడ్ ని శనివారం రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని అదేశవిధంగా ప్రొఫెసర్ కోదండరామ్ ని వారి క్యాంపు కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. స్కాలర్ షిప్ లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరాం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ ల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘ సభ్యులు, యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళను కోటీశ్వరులు గా చూడటమే ప్రభుత్వ లక్ష్యం

- మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి

టీ మీడియా, మార్చి 16, చిన్నంబావి: చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి చౌరస్తా లో మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి,ఆధ్వర్యం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, చిత్ర పాటలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామ మహిళ సమైక్య సంఘానికి కోటి రూపాయల రుణం తో పాటు మహిళ సంఘం లోని ప్రతి సభ్యురాలి కి ఐదు లక్షల రూపాయల భీమ సౌకర్యం, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించి,మహిళ లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని కలవడం పూర్వజన్మ సుకృతం

- మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో : నాగర్ కర్నూల్ పట్టణంలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేయడం జరిగింది. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా నుంచి బిజెపి నాయకులు మహిళా మోర్చా నాయకురాలు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నను. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ ని కలుసుకోవటం చాలా సంతోషంగా ఉంది. మోడీని చూస్తుంటే శ్రీరాముని చూసినంత అనుభూతి నాకు కలిగింది. ఆయనను కలుసుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా నేను భావిస్తున్నాను. ఇలాంటి అరుదైన అవకాశాలు భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమని మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన తెలిపారు. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సమావేశానికి అధ్యక్షుడు డి నారాయణ, ప్రభాకర్, బచ్చిరాము, రాష్ట్ర మహిళా మోర్చా ఉప కోశాధికారి జ్యోతి రమణ, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ప్రధాన కార్యదర్శి అశ్విని రాధ, కార్యదర్శులు సూగురు లక్ష్మి, సరోజ, విమల, అలివేలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పోషణ పై అవగాహన సదస్సు

టీ మీడియా, మార్చి 16, ఓదెల : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని తారక రామా కాలనీ, అంగన్వాడి ఐదో కేంద్రం నందు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓదెల అంగన్వాడి సెంటర్ పరిధిలోని 19 అంగన్వాడీ కేంద్రాల యొక్క టీచర్లు మరియు సూపర్వైజర్ శ్రీమతి ఉమాదేవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ ఉమాదేవి,గర్భిణి స్త్రీలు మరియు బాలింత తల్లులకు పోషక ఆహార విలువలను, అలాగే పూర్వ ప్రాథమిక పాఠశాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదే విధంగా మహిళా సాధికారిత కేంద్రం కో- ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా సాధికారత యొక్క ముఖ్య ఉద్దేశాలను అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఈ రోజుల్లో మహిళలు అనేక రంగాల్లో ముందున్నప్పటికీ గాను ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించి ముందుకు వెళ్లే దిశగా ఉండాలని అన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని, సఖి అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 181,1098, 155209, 14567, 112, 14416, 1930 మొదలగు నంబర్లను అందరూ వినియోగించుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ షహబ్ ఖాన్ మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్య పోషక విలువలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు చర్యల గురించి సూచించారు,అన్న ప్రసానం, గర్భిణి స్త్రీలకు సీమంతం, అక్షరభ్యాసం చేపట్టడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింత తల్లులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్గత చెక్ పోస్ట్ గుంపులలో ఏర్పాటుచేసిన పోలీసులు

టీ మీడియా, మార్చి 16, ఓదెల : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలో ఏం పి ఎలక్షన్ ల సందర్భంగా ముందస్తుగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది, ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని, సందర్శించిన సుల్తానాబాద్ సిఐ, సుబ్బారెడ్డి మరియు పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి,అనంతరం మాట్లాడుతూ, ప్రజలు అధిక మొత్తంలో, డబ్బు లేదా, బంగారం, మరియు విలువైన వస్తువులు, రసీదు లేకుండా, తీసుకొని, వెళ్ళరాదని, లేనిపక్షంలో, డబ్బు,ను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు, ప్రజలు అప్రమత్తంగా ఉండి, పోలీసులకు సహకరించాలని కోరారు.

కవిత అరెస్టు ఎన్నికల స్టంట్: సీఎం రేవంత్ రెడ్డి

టి మీడియా, మార్చి 16,హైదరాబాద్ : కవిత అరెస్టు ఎన్నికల స్టంట్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజాపాలనకు రేపటితో వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడారు.'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోడీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోడీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, బిజెపి మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ బిజెపి, బిఆర్ఎస్ ఆడుతున్న డ్రామా. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు బిజెపి-బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయి. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోడీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోడీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదు" అని రేవంత్ మండిపడ్డారు.

ఎమ్మెల్సీ కవిత కు 7 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



టీ మీడియా, మార్చి 16, న్యూ ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రౌస్ అవెన్యూ కోర్టు 7 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈనెల 23 వరకు ఈడీ కస్టడీకి అనుమతించింది ధర్మాసనం. శుక్రవారం సాయంత్రం బంజారా హిల్స్ లోని ఆమె నివా సంలో అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు ఈరోజు ఉదయం సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చారు. సుదీర్ఘ వాదనల తర్వాత మార్చి 23 వరకు కవితను ఈడీ కస్టడీకి అనుమతిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించగా.. ఈడీ తరఫున ఎన్.కె మట్టా, జోయబ్ హుసేన్ వాదించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిటిసి

టీ మీడియా, మార్చి 16, వనపర్తి బ్యూరో : కాంగ్రెస్ పార్టీలో చేరిన బలిజపల్లి- జంగమయ్యపల్లి జంట గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి గిరమ్మ. ఆమెతో పాటు పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీటీసీగా గెలుపొందానే తప్ప తనకు ఎప్పుడు ఎలాంటి గౌరవం దక్కలేదని నేడు కాంగ్రెస్ పార్టీ నిరుపేదల అభివృద్ధికై పాటుపడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న తీరుకు ఆకర్షితురాలునై కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నానని ఎంపిటిసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పోలికే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, మాజీఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గంధం రాజశేఖర్, మధుసూదన్ గౌడ్, బీరం రాజశేఖర్ రెడ్డి, నాయకులు లక్కాకుల సతీష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గాన వెలగాలి జగద్గురు సందేశం

టీ మీడియా, మార్చి16, వనపర్తి బ్యూరో : ఆత్మకూరు మండల కేంద్రంలో కత్తెపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశైల జగద్గురు శ్రీ శ్రీ చెన్న సిద్ధ రామ పండితారాధ్య శివ చార్య 1008 జగద్గురు కత్తెపల్లి గ్రామస్తులకు భక్తి మార్గాన్ని వెలగాలని చక్కటి సందేశం తెలిపారు రానున్న రోజుల్లో మక్తల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర కార్మిక కల్లుగీత చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎండి రహమతుల్లా, రాయచూర్ పరమేశ్, నల్గొండ శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జ్ తులసిరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, వెంకట్ నర్సింగ్, ఎస్.టి.డి శ్రీనివాసులు, చిరంజీవి, కత్తెపల్లి గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడు రాజు ముదిరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- నీలం మధు ముదిరాజ్

టీ మీడియా, మార్చి 16, మెదక్ : మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల్ బురుగు పల్లిలోంచేపల చెరువు చెరువు విషయం లో యువకుడు కొల్లూరు రాజు చెరువులో మునిగి చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎంఆర్ యువసేన అధినేత నీలం మధు ముదిరాజ్ గారు తక్షణమే స్పందించి 25,000 ఇరవై ఐదు వేల రూపాయలు ఆర్థిక పంపించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని మెదక్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు మానెగండ్ల రామకిష్టయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్టి అక్షయ్, మహిళా అక్షరాలు బోయిని అరుణ, బోయిని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పడిగే స్వరూప, గౌరవ అధ్యక్షులు భీమని శ్రీనివాస్, ఎన్.ఎం.ఆర్ యువసేన నాయకులు సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, వీరబోయిన సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత భర్తతో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు..

టీ మీడియా, మార్చి 16, ఢిల్లీ : లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మరో అడుగు ముందుకేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కు తాజాగా నోటీసులు జారీ చేసింది. కవిత భర్తతో సహా కవిత వ్యక్తిగత సిబ్బంది అయిన మరో ముగ్గురికి కూడా ఈడీ అధికారులు నోటీసులు అందించారు. ఇప్పటికే వీరి నలుగురు ఫోన్లు సీజ్ చేశారు. శుక్రవారం కవిత ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. కవిత భర్త అనిల్ వ్యాపార లావాదేవీలపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు తాజాగా నోటీసులు జారీ చేసింది.

కవితకు కస్టడీ.. తదుపరి చర్యల్లో బీఆర్ఎస్..

కవితకు కోర్టు 7 రోజుల పాటు ఈడీ కస్టడీ ఇవ్వడంతో తదుపరి చర్యలకు బీఆర్ఎస్ పూనుకుంది. స్వయంగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ రంగంలో దిగి.. ఢిల్లీలో అడ్వాకేట్స్ టీంను ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. న్యాయవాది సోమా భరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక లీగల్ సెల్ కవిత కేసు విషయంలో పని చేయనున్నారు. మరోవైపు ఈ కేసు కొలిక్కివచ్చే వరకూ కవిత కుటుంబసభ్యులు కొందరు ఢిల్లీలోనే మకాం వేయనున్నారట. ఇప్పటికే కొందరు మాజీ మంత్రులు ఢిల్లీకి షిఫ్ట్ కాగా..